క్లుప్తంగా

ముస్లింలకు ఈద్ ముబారక్



మెదక్ కలెక్టరేట్: ముస్లింకు కలెక్టర్ రాజర్షిషా ఈద్ ఉల్ ఫితర్ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ముస్లింలు రంజాన్ మాసాన్ని అత్యంత పవిత్రమైన మాసంగా పరిగణిస్తారని పేర్కొన్నారు.



మెదక్ మున్సిపాలిటీ: మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ముస్లింలకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు.

బ్యాంకు రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

నర్సాపూర్: మహిళా సంఘాల సభ్యులు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఏపీఎం గౌరీశంకర్ సూచించారు. శుక్రవారం పట్టణంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో నెల వారి మండల సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ సత్యనారాయణ మాట్లాడుతూ.. మహిళా సంఘాలకు నిబంధనల మేరకు సేవ చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. అనంతరం బ్యాంకు మేనేజర్‌ను మహిళా సంఘాల ప్రతినిధులు సన్మానించారు.

ధాన్యం కొనుగోలుపై అవగాహన

వెల్దుర్తి(తూప్రాన్): వరికోతలు ప్రారంభమైన దృష్ట్యా ధాన్యం కొనుగోలుపై మాసాయిపేట రైతువేదికలో ప్రజాప్రతినిధులు, హార్వెస్టర్ ప్రతినిధులతో వ్యవసాయ శాఖ అధికారులు సమావేశం ఏర్పాటు చేశారు. వరికోత సమయంలో హార్వెస్టర్ నిర్వాహకులు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఏఓ రాజశేఖర్‌గౌడ్, ఏఈఓ రజిత, సర్పంచ్‌లు మదుసూధన్‌రెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఈకేవైసీ తప్పనిసరి

కౌడిపల్లి(నర్సాపూర్): పీఎం కిసాన్ సమ్మాన్ నిధి డబ్బుల కోసం రైతులు తప్పనిసరిగా ఈకేవైసీ చేసుకోవాలని మండల ఏఓ స్వప్న తెలిపారు. శుక్రవారం మండలంలోని తునికిల రైతులకు పీఎం కిసాన్ ఈకేవైసీపై అవగాహన కల్పించారు. ఏఓ మాట్లాడుతూ.. రైతులు త్వరగా ఈకేవైసీ చేసుకోవాలని చెప్పారు. ఏఈఓ రాజశేఖర్‌గౌడ్, రైతులు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తను వేరుచేసి ఇవ్వాలి



మాట్లాడుతున్న కౌన్సిలర్లు

నర్సాపూర్: తడి, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని రెండో వార్డు కౌన్సిలర్ లత, మూడో వార్డు కౌన్సిలర్ ఇస్రత్ సిద్దిఖా ప్రజలను కోరారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శుక్రవారం తడి, పొడి చెత్తతో పాటు హానికర చెత్తను వేరు చేసి ఇచ్చేందుకు ప్రజలను చైతన్య పరిచేందుకు సాంస్కృతిక కళా బృందం సభ్యులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. పట్టణంలోని రెండు, మూడు వార్డుల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

సీపీఆర్‌తో ప్రాణాలు రక్షించొచ్చు

చిన్నశంకరంపేట(మెదక్): గుండెపోటుకు గురవుతున్న అత్యవసర సమయంలో సీపీఆర్ చేయడం ద్వారా మనుషుల ప్రాణాలను రక్షించొచ్చని మెడికల్ ఆఫీసర్, డాక్టర్ సాయి సింధు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐకేపీ సమావేశ మందిరంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఆర్ చేసే విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, ఎంపీఓ గిరిధర్‌రెడ్డి, ఎస్‌ఐ సుభాష్‌గౌడ్, ఏపీఓ వెంకటసాయి, పోలీస్, పంచాయతీ, ఎన్‌ఆర్‌ఈజీఎస్, వ్యవసాయ, ఐకేపీ, అంగన్‌వాడీ సిబ్బంది ఉన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు



పెద్దశంకరంపేట(మెదక్): ఇఫ్తార్ విందులో ముస్లింలు

పెద్దశంకరంపేట(మెదక్): పెద్దశంకరంపేటలో జామా మసీదు ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ సంజీవరెడ్డి పాల్గొన్నారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, రాజేందర్‌గౌడ్, నారాగౌడ్, సంగమేశ్వర్, పండరి, రఘుపతిరెడ్డి, సాయిలు, ఎంపీటీసీ రాజునాయక్ తదితరులున్నారు.

రేగోడ్(మెదక్): మండల కేంద్రం రేగోడ్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ ఎన్.వీరప్ప ముస్లింలకు ఇఫ్తార్‌విందు ఏర్పాటు చేశారు.

మనోహరాబాద్(తూప్రాన్): ప్రశాంత వాతావరణంలో పండగను జరుపుకోవాలని ఎస్‌ఐ సందీప్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. పీఏసీఎస్ డైరెక్టర్ జావీద్‌పాషా, మైనార్టీ నాయకులు ఉన్నారు.

బిల్లులు ఇస్తేనే కొత్త పనులు

- పనులు చేసి లక్షలు నష్టపోయాం: కాంట్రాక్టర్లు, హెచ్‌ఎంలు
- రసాభాసగా మన ఊరు – మనబడి సమావేశం



పీఆర్ ఏఈపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కాంట్రాక్టర్

అల్లాదుర్గం(మెదక్): మన ఊరు – మనబడి పనులు చేసి నష్టపోయాం, పనులు చేసే వరకు బతిమిలాడిన అధికారులు పనులు పూర్తి చేసి బిల్లులు రాక అప్పులపాలు అయ్యామని పంచాయతీరాజ్ శాఖ అధికారులపై కాంట్రాక్టర్లు, హెచ్‌ఎంలు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. చేసిన బిల్లులు మొత్తం ఇస్తేనే కొత్త పనులు చేస్తామని అప్పటి వరకు పనులు ముట్టుకోమని చెప్పారు. ఈ సంఘటన శుక్రవారం అల్లాదుర్గంలో బాలుర జెడ్పీ పాఠశాలలో ఎస్‌ఎంసీ చైర్మన్, సర్పంచ్, కాంట్రాక్టర్‌లు, హెచ్‌ఎంల సమావేశంలో చోటు చేసుకుంది.

ఎంపీడీఓ శంకర్ ఆధ్వర్యంలో బాలుర జెడ్పీ పాఠశాలలో మన ఊరు – మనబడి పనుల సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు, సర్పంచ్, హెచ్‌ఎంలు మాట్లాడుతూ.. మన ఊరు – మనబడి పనులు చేసి లక్షలు నష్టపోయాం, చేసిన పనికి సక్రమంగా బిల్లులు రాలేవని ఏఈని అడిగితే బదిలీ అయిన ఏఈతోనే ఎంబీ చేసుకోవాలని వచ్చిన ఏఈ చెప్పాడన్నారు.

- పనులు చేసిన కాయిదంపల్లి సర్పంచ్ అప్పులపాలయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.
- అల్లాదుర్గం పీఆర్ ఏఈ ఈశ్వర్ నాయక్ స్పందిస్తూ.. కాంట్రాక్టర్లు, సర్పంచ్, హెచ్‌ఎంలు అబద్దాలు చెబుతున్నారని, చేసిన పనులకు జీఎస్టీ పోగా బిల్లులు వచ్చాయని, ఎంబీ చేసిన ఏఈనే అడగాలని, కలెక్టర్ వద్దకే వెళ్లి చెప్పుకోండి అని పేర్కొన్నారు.
- ఒక అధికారి ఇలాంటి మాటలు మాట్లాడమేమిటని హెచ్‌ఎంలు, కాంట్రాక్టర్లు తీవ్ర స్థాయిలో ఏఈపై ఆగ్రహం వ్యక్తం చేశారు.
- సర్పంచ్‌లు అంజయ్య యాదవ్, రంజీత్, ఎంపీటీసీ దశరథ్, రాజు, కాంట్రాక్టర్ రమేశ్ మాట్లాడుతూ.. 30 ఫ్యాన్లు ఏర్పాటు చేస్తే 15 ఫ్యాన్లకు బిల్లులు ఏలా చేస్తారని వాపోయారు.
- చేసిన పనులకు బిల్లులు పూర్తిగా ఇస్తేనే కొత్త పనులు చేస్తామని చెప్పారు.
- అల్లాదుర్గం పీఆర్ డిప్యూటి ఈఈ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎస్టీమేషన్ కంటే ఎక్కువ పనులు చేయడం, జీఎస్టీ కట్ కావడంతో బిల్లులు తక్కువ వచ్చాయని తెలిపారు. ఇకపై బిల్లులు తక్కువ రాకుండా రికార్డులు చేస్తామని, పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు ధనుంజయ్య, జానార్దన్, గురునాథ్ , రంజీత్ తదితరులు పాల్గొన్నారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి

శివ్వంపేట(నర్సాపూర్): మన ఊరు – మన బడి ద్వారా చేపట్టాల్సిన పనులు త్వరగా పూర్తి చేయాలని ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అన్నారు. శుక్రవారం శివ్వంపేట ఉన్నత పాఠశాలలో మన ఊరు – మన బడి పనులపై సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ బుచ్చనాయక్, ఎంపీడీఓ నవీన్‌కుమార్, ఇరిగేషన్ ఏఈ సునీత, వివిధ పాఠశాలల హెచ్‌ఎంలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): పేటలో ఆయా గ్రామాల హెచ్‌ఎంలు, కాంట్రాక్టర్‌లు, సర్పంచ్‌లతో నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ శ్రీనివాస్, పీఆర్ ఏఈ ఈశ్వర్‌నాయక్, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లి ఉన్నత పాఠశాలలో ఆయా గ్రామాల హెచ్‌ఎంలు, కాంట్రాక్టర్‌లు, సర్పంచ్‌లతో నిర్వహించిన సమావేశంలో మండల నోడల్ అధికారి బాలరాజు, ఐబీ డిప్యూటీఈఈ జగన్నాథం, ఏఈ రాంమోహన్, పీఆర్‌ఏఈ ప్రభాకర్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, హెచ్‌ఎం రాధకిషన్, ఎస్‌ఎంసీ చైర్మన్ జగన్ వివిధ గ్రామాల సర్పంచ్‌లు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల కేంద్రం చిలప్‌చెడ్ ఉన్నత పాఠశాలలో ఆయా గ్రామాల హెచ్‌ఎంలు, కాంట్రాక్టర్‌లు, సర్పంచ్‌లతో నిర్వహించిన సమావేశంలో పీఆర్‌ఏఈ మధుబాబు, నోడల్ అధికారి విఠల్, ఎంపీపీ వినోదరెడ్డి, ఎంపీడీఓ శశిప్రభ, నాయకులు తదితరులు పాల్గొన్నారు

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎంపీపీ సిద్ధరాములు ఆధ్వర్యంలో మన ఊరు – మన బడి పనుల సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి ఎంఈఓ, డీఈఓ హాజరు కాకపోవడం గమనార్హం. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎంలు జ్ఞానమాల, శ్రీనివాస్, దుర్గేష్, శ్రీనివాస్, నిజాంపేట సర్పంచ్ అనూష లక్ష్మీనర్సింలు, సీఆర్‌పీ రాజు తదితరులు పాల్గొన్నారు.



నిజాంపేట(మెదక్): మాట్లాడుతున్న ఎంపీపీ సిద్ధరాములు



శివ్వంపేట: మాట్లాడుతున్న ఎంపీపీ హరికృష్ణ



కౌడిపల్లి(నర్సాపూర్): కౌడిపల్లిలో..

ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు

ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి



ప్రెస్ క్లబ్ ప్రతినిధులతో ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి

మెదక్ రూరల్: మెదక్ ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయించనున్నట్లు సీఎం రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హవేళిఘనాపూర్ మండలంలోని కూచన్‌పల్లి గ్రామంలోని క్యాంప్ కార్యాలయంలో నూతన మెదక్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఎమ్మెల్సీని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నూతన ప్రెస్ క్లబ్ ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మానించారు. కార్యక్రమంలో మెదక్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు దొంతి నరేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, గౌరవాధ్యక్షుడు కిషన్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహచారి, సలహాదారులు చంద్రశేఖర్, గోపాల్‌గౌడ్, వికాస్, రాజశేఖర్, నవీన్, సురేందర్ రెడ్డి, కోశాధికారి సంగమేశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రియాజ్, ప్రెస్ క్లబ్ ప్రతినిధులు లక్ష్మణ్, రాజగౌడ్, సిద్దు, సందీప్, నాగరాజుశర్మ, శ్రీనివాస్, శ్రీరామ్, శ్రీకాంత్, కుమార్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, యూసుఫ్, హమీద్, చెవిటి అశోక్, సాయిరామ్, సాయిలు, రమేశ్‌గౌడ్, ఫనిరాజ్, శ్రీనివాస్, గిరి, నర్సింలు, మల్లికార్జున్, సాయి తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ ఏర్పాటే లక్ష్యం



దీక్షలో కాంగ్రెస్ నాయకులు

రామాయంపేట(మెదక్): రెవెన్యూ డివిజన్ ఏర్పాటే లక్ష్యమని అఖిలపక్ష నాయకులు అన్నారు. పట్టణంలో రెవెన్యూ డివిజన్ సాధన కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో కొనసాగుతున్న దీక్షలు శుక్రవారం నాటికి 26వ రోజుకు చేరుకున్నాయి. ఈమేరకు దీక్షలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. దీక్షలకు కుల సంఘాలు, యువజన సంఘాలు, వ్యాపారులు మద్దతు పలుకుతున్నారు.

సమాచారం ఇవ్వకుండా కానుకలు పంపిణీ చేస్తారా ?



మాట్లాడుతున్న వెంకటేశ్వర్‌రెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): ప్రభుత్వం ముస్లింలకు పంపిణీ చేసిన రంజాన్ కానుక దుస్తువులను సర్పంచ్‌లకు తెలపకుండా పంపిణీ చేయడం ఏమిటని మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వేంకటేశ్వర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం కౌడిపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తహసీల్దార్ సర్పంచ్‌లకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా దుస్తులు పంపిణీ చేశారని వాపోయారు. కార్యక్రమంలో ఉసర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, వార్డు సభ్యులు తిరుమలేశ్ పాల్గొన్నారు.

పురుగుల బియ్యం సరఫరాపై ఫిర్యాదు



డిప్యూటీ తహసీల్దార్ ఆదర్శ్‌కుమార్‌కు వినతిపత్రం ఇస్తున్న యువకులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని సోమక్కపేట్ గ్రామంలోని రేషన్ దుకాణంలో ఈ నెల ముక్కిన, పురుగుల బియ్యం సరఫరాపై ఆ గ్రామ యువకులు డిప్యూటీ తహసీల్దార్ ఆదర్శ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామానికి 2020 – 21 సంవత్సరం నాటి నిల్వ ఉన్న ముక్కిన, పురుగుల బియ్యం పంపిణీ చేశారని, ఆ బియ్యం తీసుకున్న లబ్ధిదారులు వాటిని ఏలా తినేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో యువకులు శ్రీకాంత్‌గౌడ్, మహేశ్, అర్జున్, జగదీష్, మురళి, శేఖర్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన

నర్సాపూర్: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పలు పథకాలపై అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన కల్పించినట్లు మండల సూపర్‌వైజర్ సరళకుమారి చెప్పారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు సమావేశంలో పాల్గొన్నారని, సమావేశం స్థానిక రైతు వేదికలో ఏర్పాటు చేసినట్లు ఆమె చెప్పారు. సమావేశంలో న్యూటిషన్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ స్కీం తదితర అంశాలపై వారికి అవగాహన కల్పించామని తెలిపారు.

రెడ్ల ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, సంఘం ప్రతినిధులు

రామాయంపేట(మెదక్): ఈనెల 28న మెదక్‌లోని శ్రీవేంకటేశ్వర గార్డెన్‌లో నిర్వహించనున్న రెడ్ల ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించి పోస్టర్లను శుక్రవారం మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, సంఘం ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈమేరకు సంఘం ప్రతినిధులు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఆమెను కలిశారు. ఈ సమ్మేళనానికి తాను హాజరవుతానని ఆమె హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రెడ్డి సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, తదితరులున్నారు.

‘టీఎస్‌పీఎస్సీని రద్దు చేయాలి’



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న ఏబీవీపీ నాయకులు

నర్సాపూర్: తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ బోర్డు (టీఎస్‌పీఎస్సీ బోర్డు)ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ నాయకులు శుక్రవారం తహసీల్దార్ ఆంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ సంఘటనపై సిట్ విచారణ నివేదికను బహిరంగ పర్చాలని, సీబీఐతో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. లీకేజీ కుంభకోణంలో రాజకీయ జోక్యంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరపించాలని కోరారు. కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భానుప్రసాద్, నర్సాపూర్ నగర కార్యదర్శి రాహుల్‌గౌడ్, నాయకులు అక్షయ్‌గౌడ్, కిషోర్, కార్తీక్, అజయ్ తదితరులు ఉన్నారు.

గొర్రెల పెంపకంతో అభివృద్ధి చెందాలి

రామాయంపేట మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్



రామాయంపేట(మెదక్): మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్

రామాయంపేట(మెదక్): గొర్రెల అభివృద్ధి పథకాన్ని సద్వినియోగం చేసుకుంటూ లబ్ధిదారులు అభివృద్ధి చెందాలని మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ సూచించారు. శుక్రవారం రామాయంపేటలోని రైతు వేదిక కార్యాలయంలో గొర్రెల కాపరులకు నిర్వహించిన అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యాదగిరి, ఎంపీడీఓ ఉమాదేవి, వెటర్నరీ డాక్టర్లు శ్రీనివాసరావు, సుధాకర్, మండల వ్యవసాయ అధికారి రాజ్‌నారాయణ పాల్గొన్నారు.



అల్లాదుర్గం(మెదక్): మండల కేంద్రంలో..

అల్లాదుర్గం(మెదక్): అల్లాదుర్గంలో రెండో విడత గొర్రెల లబ్ధిదారులతో పశుసంవర్ధశాఖ జిల్లా ఏడీ కొండల్‌రెడ్డి అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కరుణ, ఎంపీడీఓ శంకర్, పశువైద్యాధికారి నాగార్జున, సర్పంచ్ అంజయ్య యాదవ్, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రంలో రెండో విడత గొర్రెల పంపిణీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపీపీ హరికృష్ణ ఎంపీడీఓ నవీన్‌కుమార్, ఉప తహసీల్దార్ ప్రభుదాస్, పశువైద్యులు సంధ్య, ప్రియాంక తదితరులు ఉన్నారు.

రంజాన్ కానుకల పంపిణీ



శివ్వంపేట(నర్సాపూర్): దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం



పెద్దశంకరంపేట(మెదక్): పేటలో..

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటకు చెందిన ముస్లింలకు రంజాన్ పండగ సందర్భంగా జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం దుస్తులు పంపిణీ చేశారు. అలాగే గోమారం గ్రామంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రగౌడ్ రంజాన్ కానుకలు అందజేశారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో మండలంలోని 250 మంది ముస్లింలకు మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ చైర్మన్ మైనంపల్లి రోహిత్ రంజాన్ కానుకలను అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజిరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ గంగా నరేందర్, మైనంపల్లి రంగారావు, యాదవరావు, బీఆర్‌ఎస్ నాయకులు పవన్‌గౌడ్, శంకరయ్య, రమేశ్‌గౌడ్, గణేశ్, నగేశ్, మైనార్టీ నాయకులు బాబా, సయ్యద్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని పేట ఎంపీపీ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వం నుంచి మంజూరైన రంజాన్ కానుకలను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వేణుగోపాల్‌గౌడ్, వైస్ ఎంపీపీ లక్ష్మీరమేశ్, ఎంపీటీసీలు దత్తు, వీణసుభాష్‌గౌడ్, కో ఆప్షన్ సభ్యుడు యాదుల్ హుస్సేన్, రైతుబంధు అధ్యక్షుడు సురేశ్‌గౌడ్, మల్లేశం, అశోక్ ఉన్నారు.

‘భగీరథ’ ట్యాంకు క్లీన్

సాక్షి ఎఫెక్ట్..

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని బీసీ కాలనీ(గాంధీనగర్) భగీరథ మంచి నీటి ట్యాంకును గ్రామ పంచాయతీ సిబ్బంది శుక్రవారం శుభ్రం చేశారు. ట్యాంకు నుంచి నీటిని సరఫరా చేసే పైపును కూడా ఒక చోట కట్ చేసి నీటిని బయటకు పంపి క్లీన్ చేశారు. శుక్రవారం సాక్షి లో భగీరథ నీటిలో పక్షి ఈకలు అనే కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన గ్రామపంచాయతీ సిబ్బంది రంగంలోకి దిగారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్ పర్యవేక్షణలో కాలనీ సమీపంలోని నీటి ట్యాంకును శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ ఏఈ నిఖిల కాలనీలో ఇంటింటికీ తిరిగి నీటి సరఫరాపై ఆరా తీశారు.



బ్లీచింగ్ పౌడర్‌ను నీటిలో కలుపుతున్న తీరును పరిశీలిస్తున్న ఏఈ నిఖిల

సంక్షిప్త వార్తలు

◆ తైబజారు వేలం

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో శుక్రవారం సర్పంచ్ గెరిగంటి అనూష ఆధ్వర్యంలో తైబజారు వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా నిజాంపేట తైబజారును రూ. 3 లక్షలకు వేలంలో తమ్మలి రమేశ్ గెలుచుకున్నారని జీజీ. ఉప సర్పంచ్ బాబు, వార్డు సభ్యులు తాడెం తిరుపతి, అగయ్య, లక్ష్మీ నర్సింలు, మేకల రమేష్, రఫీక్, కారోబర్ కొండల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

◆ ఇంటి క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోవాలి

నిజాంపేట(మెదక్): మండలంలోని గ్రామ పంచాయతీ ద్వారా అనుమతి పొంది ప్రభుత్వ భూమి కలిగి ఉన్నవారు ఈనెల 30వరకు ఇంటి క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ గంగప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

◆ సీసీరోడ్డు పనులు ప్రారంభం

టేక్మాల్(మెదక్): మండల కేంద్రం టేక్మాల్ మహంకాళీ దేవాలయ ప్రాంగణంలో శుక్రవారం ఉపాధి హామీ నిధులతో సర్పంచ్ నాయికోటి సుప్రజా ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఇందులో ఎంపీపీ చింత స్వప్న, ఎంపీటీసీ నిమ్మ వాణి, బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు భక్తుల వీరప్ప, నాయకులు శ్రీధర్‌రెడ్డి, సిద్దయ్య, సుధాకర్, నిమ్మ రమేశ్, పాపయ్య, సత్యం, బాపురెడ్డి, శంకరయ్య, రాములు, సురేష్, ధనుంజయ, సల్లా ఉద్దీన్, మల్లేశం తదితరులు ఉన్నారు.

◆ అంబలి పంపిణీ

నర్సాపూర్: తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నర్సాపూర్‌కు చెందిన మాజీ వార్డు సభ్యుడు నాగరాజుగౌడ్ ప్రతీ శుక్రవారం అంబలి పంపిణీ చేస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం అంబలి పంపిణీ కార్యక్రమాన్ని పట్టణంలో ఆయన ప్రారంభించారు.

◆ ఆర్థిక సాయం

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని ముట్రాజ్‌పల్లి గ్రామానికి చెందిన తలారి భూదయ్య, లక్ష్మీ ఇటీవల మృతి చెందారు. కుటుంబం పెద్దదిక్కును కోల్పోవడంతో ఆ కుటుంబానికి గ్రామానికి చెందిన పలువురు స్నేహితులు ఏర్పాటు చేసిన ×మనలో ఒకరు మనతో అందరు× గ్రూప్‌సభ్యులు రూ. 23వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, సర్పంచ్ సంజీవ్, గ్రామస్తులు సత్యాగౌడ్, మహేందర్, నరేష్‌గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

◆ ఆహ్వానం

చేగుంట(తూప్రాన్): మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో ఈనెల 24 నుంచి ప్రారంభమయ్యే గంగమ్మ జాతరకు రావాలని శుక్రవారం ఎంపీ ప్రభాకర్‌రెడ్డికి హైదరాబాద్‌లో ఆహ్వానం అందించినట్లు సర్పంచ్ రాములు తెలిపారు. ఎంపీని కలిసిన వారిలో నాయకులు నర్సింలు, నారాయణరెడ్డి, గంగపుత్ర సంఘం నాయకులు ముత్యాలు, అశోక్, నర్సింలు, ముత్యాలు, శంకర్ సత్తయ్య ఉన్నారు.

◆ అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

నిజాంపేట(మెదక్): మండలంలోని కల్వకుంట గ్రామంలో అనాథ మృతదేహానికి సర్పంచ్ తమ్మన్నగారి కృష్ణవేణి మదుసుధన్‌రెడ్డి, గ్రామస్తులు అంత్యక్రియలు నిర్వహించారు. మండలంలోని కల్వకుంట గ్రామానికి బలసంత ఎల్లవ్వ(65) గురువారం రాత్రి మృతి చెందింది. ఈ మేరకు శుక్రవారం బలసంత ఎల్లవ్వకు సంతానం లేకపోవడంతో గ్రామ సర్పంచ్ అంత్యక్రియలు నిర్వహించారు

◆ పాఠశాలకు డెస్కులు, టేబుల్స్ అందజేత

తూప్రాన్: మండలంలోని కిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలకు శుక్రవారం పాన్‌సీడ్స్ ఫౌండేషన్‌కు చెందిన గిరిరాజ్ నారాయణ్ కుమావత్ 19 డ్యూయల్ డెస్కులు, 10 క్లాస్ టీచర్స్ టేబుల్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం లక్ష్మణ్ దాతను సన్మానించారు. ఎంఈఓ యాదగిరి, సర్పంచ్ పోచయ్య, ఎస్‌ఎంసీ చైర్మన్ శ్రీశైలం ఉన్నారు.

◆ ఉచిత వైద్య శిబిరం

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని పర్కిబండలో ఏఐజీ ఆస్పత్రి గచ్చిబౌలి ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ అర్జున్ ప్రారంభించారు. కార్యక్రమంలో రేడియాలజిస్ట్ డాక్టర్ వినీషా, ఎండోస్కోపీ డాక్టర్ పద్మప్రియ, డాక్టర్ రాజేందర్‌పాటిల్, టెక్నిషియన్‌లు సాయికుమార్, ప్రసన్న, నర్సులు సరిత, మౌనిక, కృష్ణవేణి, సిబ్బంది తదితరులున్నారు.

◆ సబ్సిడీ గొర్రెలకు డీడీలు కట్టాలి

మనోహరాబాద్(తూప్రాన్): రెండో విడత గొర్రెల పంపిణీలో భాగంగా రానీ వారు డీడీలు కట్టాలని సర్పంచ్ మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మనోహరాబాద్ గ్రామ పంచాయతీ వద్ద వెటర్నరీ వైద్యులు, యాదవ సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు. కార్యదర్శి రూపగౌడ్, వెటర్నరీ జేఓ రాజారాం తదితరులు పాల్గొన్నారు.

◆ పనులు పూర్తి చేయండి

పాపన్నపేట(మెదక్): మన ఊరు – మన బడి పథకం కింద మంజూరైన పనులను త్వరలో పూర్తి చేయాలని ఎంఇఓ నీలకంఠం కోరారు. శుక్రవారం మండల సర్పంచ్‌లతో పాపన్నపేటలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

◆ తూప్రాన్ బీజేపీ అధ్యక్షుడిగా మహేశ్‌యాదవ్

తూప్రాన్: మండల బీజేపీ నూతన అధ్యక్షుడిగా యావాపూర్‌కు చెందిన మహేశ్‌యాదవ్ ఎన్నికయ్యారు. దీంతో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఆంజనేయులు యాదవ్, గజ్వేల్ నియోజకవర్గ కన్వీనర్ సాయిబాబా, జిల్లా మోర్చా అధ్యక్షుడు యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్ ఆయనకు నియామక పత్రం అందజేశారు.

◆ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

సాక్షి ఎఫెక్ట్..

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలో దెబ్బతిన్న రోడ్ల గురించి సాక్షి దినపత్రికలో ఈ నెల 17న ఇవేం రోడ్లు అనే కథనం ప్రచురితమైంది. దీంతో సంబంధిత ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి నిధులు మంజూరు చేశారు. పాడైపోయిన రోడ్ల మరమ్మతులు చేపట్టక పోవడంతో ఆయా గ్రామాలు ప్రజాలు తీవ్ర ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నిధులు మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి మండల ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

◆ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

పాపన్నపేట(మెదక్): మండల పరిధిలోని పొడిచన్‌పల్లిలో శుక్రవారం ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్‌రెడ్డి, ఏపీడీ బీమయ్య, డీఎస్‌ఓ శ్రీనివాస్, డీపీఎం మోహన్, ఎంపీడీఓ జగదీశ్వరచారి, ఏపీఎం సాయిలు పాల్గొన్నారు.

◆ సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

పాపన్నపేట(మెదక్): తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ వీఓఏలు శుక్రవారం పాపన్నపేటలో ఏపీఎం సాయిలుకు వినతిపత్రం సమర్పించారు. సాయాగౌడ్, వెంకటలక్ష్మి, మంగాదేవి, ప్రతిభ, పరమాత్మ, స్వాతి పాల్గొన్నారు.

◆ సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని జగ్గంపేట గ్రామానికి చెందిన చిన్నారి లహరికి రూ.56 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును జగ్గంపేట మాజీ సర్పంచ్ అనంతరామాగౌడ్ శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో లహరి తండ్రి కుసంగి, శ్రీశైలం, నాయకులు తులసీదాస్, పాండు, యాదాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని గూడూర్ గ్రామానికి చెందిన పలువురికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్ శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో అశోక్, రాములు, హన్మంత్, కుమార్ ఉన్నారు.